ప్రజాశక్తి
శుక్రవారం 1 ఆగస్టు 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

వీర మహిళల

తెగువ స్ఫూర్తిదాయకం

- ఎన్ని నిర్భంధాలు ఎదురైనా సెంటు భూమి కూడా వదలబోం..
- కరేడు భూపోరాట మహిళలు



కరేడు మహిళలకు ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఇండోసాల్ కార్పొరేట్ కంపెనీని ఎదిరించిన గిరిజన మహిళల తెగువ ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుందని పలువురు నాయకులు ప్రశంసించారు. ఇండోసోల్ కంపెనీ భూసేకరణ వ్యతిరేకించి ధర్నాలో పాల్గొన్న కారణంగా అక్రమ కేసులు బనాయించి.. రిమాండ్ విధించబడిన కరేడు మహిళలు ఒంగోలు జిల్లా జైలు నుంచి గురువారం నాడు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సిపిఎం, సిపిఎం ఎల్(న్యూ డెమోక్రసీ)కి చెందిన నాయకులు, పలు ప్రజాసంఘాల ప్రతినిధులు వారికి జైలు వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ కోట్ల రూపాయలు విలువ చేసే అత్యంత సారవంతమైన భూములను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా సేకరించి ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టే ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకించారు. కార్పొరేట్ కంపెనీని ఎదిరించి పోరాడిన గిరి జనులపై పోలీసులు అక్రమ కేసులు 2లో



పొగాకు రైతుల ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

3లో

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

- స్థలాలను పరిశీలించిన మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా



స్థలాలను పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

ప్రజాశక్తి-దర్శి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి గురువారం పరిశీలించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకష్ణ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలితసాగర్‌తో కలిసి తూర్పు వీరాయపాలెం వద్ద రైతులతో ముఖాముఖి, కార్యకర్తలతో మాట్లాడే సభ మరియు హెలీప్యాడ్ స్థలాలను పరిశీలించారు. తూర్పువీరాయపాలెం వద్ద రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడి 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని లాంఛనంగా ఇక్కడ ప్రారంభించనున్నారు. గంగవరం రోడ్‌లోని దర్శి సమీపంలో కార్యకర్తలతో 2లో

వీర మహిళల తెగువ స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

బనాయించడం పట్ల దునుమాడారు. బెదిరింపులతో ఉద్యమాన్ని అణచలేరని ప్రజలు, ప్రజాసం ఘాల మద్దతుతో ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భూ పోరాట జెఎసి నాయకులు రమణారెడ్డి మాట్లాడుతూ భూ పోరాటం నేపథ్యంలో కరేడు రామకృష్ణాపురంలో ఓ గిరిజన కుటుంబంలో జరిగిన ఘటనను పోలీసులు 307 సెక్షన్ పేరుతో హత్యాయత్నంగా అక్రమ కేసు బనాయించి నట్లు ఆరోపించారు. పోలీస్ చర్యలు నిరసిస్తూ గత శనివారం 500 మంది ప్రజలు పోలీస్ స్టేషన్ చుట్టుముట్టి ధర్నా చేపడితే 326వ సెక్షన్ దాడి కేసుగా మార్చడం కుట్రలో భాగ మేనన్నారు. తాము చేపట్టిన భూ పోరాటానికి సిపిఎం, సిపిఎం ఎల్, బిజెవైఎం వంటి పార్టీలు, ప్రజాసంఘాలు అండగా నిలుస్తు న్నట్లు తెలిపారు. వీరి అండ ఉన్నంత కాలం తమ ఉద్యమం కొనసాగిస్తామన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు మాట్లాడుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమం అణచివేసే కంపెనీల కుట్రను గిరిజన మహిళలు తిప్పికొట్టడం ఉద్యమానికి స్ఫూర్తినిస్తుందన్నారు. ఇండిసోల్ కంపెనీకి ఎదురొడ్డి నిలిచిన శిరీష, లలితమ్మ, సునీతలను ఆయన అభినందించారు. వారు సాగిస్తున్న పోరాటానికి పార్టీ అండదండలు ఉంటాయన్నారు.

మరో భూపోరాట నాయకులు మిరియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమం పక్కదారి పట్టించేందుకు అమాయక గిరిజన మహిళలను అర్ధరాత్రి వేళ అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. ఈ ఉద్యమం ఆరంభం మాత్రమేనని, సెంటు భూమి కూడా వదులుకోబోమని ఆయన స్పష్టం చేశారు.

సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్.సాగర్ మాట్లాడుతూ చిన్నపాటి వివాదాన్ని ఆసరా చేసుకొని హత్యయత్నం, దాడి కేసు వంటి అక్రమ కేసులు పెట్టడం ఉద్యమం నీరు కార్చేందుకు కుట్రలో భాగమని విమర్శించారు. బీజేవైఎం నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ధర్నాలో పాల్గొన్న వారిపై హత్య, దాడి వంటి తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. భూ పోరాటనాయకులు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, భూ పోరాట మహిళలు శిరీష, లలితమ్మ మాట్లాడుతూ హత్య కేసులు పెట్టినంత మాత్రాన, పోలీసుల బెదిరింపులకు భయపడేది లేదని ప్రాణం ఉన్నంతవరకు తమ భూములు కాపాడుకుంటామని స్పష్టం చేశారు. తొలుత భూపోరాట మహిళలకు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పెంట్యాల కల్పన,న్యూ డెమోక్రసి నాయకురాలు పద్మ పూలమాలలు వేసి.. స్వాగతం పలికారు.

కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, సీనియర్ నాయకులు జాలా అంజయ్య, సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు వి.బాలకోటయ్య, టి మహేష్, బి వెంకటరావు, ఎన్ వీరాస్వామి, సూదనగుంట నరసింహారావు, పిడిఎస్యు నాయకులు రాజశేఖర్, బీజేవైఎం నాయకులు న్యాయవాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కూల్‌డ్రింక్ షాపు దగ్ధం

రూ.70 వేల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలం నరవతండాకు చెందిన బాణావత్ తేజా నాయక్ గడిచిన కొంతకాలంగా 565 జాతీయ రహదారిపై కోమరోలుకు సమీపంలో కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే గురువారం షార్ట్ సర్క్యూట్ కారణంగా షాపు అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకొని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో షాపులో ఉన్న ఫ్రిజ్, చిల్లర వస్తువులు, ఫర్నిచర్, సిలిండర్ సహా ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమై రూ.70 వేల విలువైన ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే యర్రగొండపాలెం నుంచి అగ్నిమాపక బృందం సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక అధికారి పి మాల్యాద్రి నేతృత్వంలో మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బందిలో కాశీవిశ్వనాథ్, రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వివాద రహితుడు తహశీల్దార్ శైలేంద్రకుమార్

ప్రజాశక్తి-పెద్దారవీడు



తహశీల్దారును సత్కరిస్తున్న ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు తహశీల్దారు పులి శైలేంద్రకుమార్ వివాద రహితుడని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. తహశీల్దారు శైలేంద్ర కుమార్ ఉద్యోగ విరమణ సభ పెద్దారవీడు తహశీల్దారు కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం కలిగిన తహశీల్దారుగా శైలేంద్రకుమార్ పేరు గడించారన్నారు. అనంతరం శైలేంద్ర కుమార్ తో పాటు ఆయన సతీమణి అంజనాదేవిలను ఘనంగా సత్కరించారు. డిప్యూటీ తహశీల్దారు రామకృష్ణ అధ్యక్షత వహించగా వ్యాఖ్యాతగా ఉపాధ్యాయుడు కె గౌతంబాబు వ్యవహరించారు. టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాస రెడ్డి, మాజీ కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, నాయకులు గుమ్మా గంగరాజు, విఆర్‌ఒల సంఘం మాజీ నాయకుడు చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, కొత్తపట్నం తహశీల్దారు ఉషారాణి, పెద్దదోర్నాల డీటీ సాలమ్మ, ఏవో ఎన్ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

ముఖాముఖి కార్యక్రమం ఏర్పాట్ల స్థలాలను మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి..

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి.. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా పేర్కొన్నారు. గురువారం నాడు కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి దర్శిలోని తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున సంబంధిత శాఖల హెచ్ఓడిలు ఈ కార్యక్రమానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి రైతులతో ఇంటరాక్ట్ అవుతున్నందున సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్‌డిఓలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్థకశాఖ జెడి రవికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, దర్శి తహశీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్‌తో పాటు డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, సిఐ వై.రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఆత్మహత్య చేసుకున్న యువకుడు

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు పట్టణంలోని సినిమా హాలు సమీపంలో ఆది(30) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన ఈ యువకుడు అదే జిల్లా తురకపల్లెకు చెందిన నసీమాను ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. వివాహం అనంతరం ఈ జంట 8 నెలల క్రితం కొమరోలు వచ్చి సినిమాహాలు సమీపంలో నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో మనస్తాపానికి గురైన ఆది ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

CHANGE OF NAME

I, BHUPANI LAKSHMI PARVATHI is legally wedded spouse of No: 10167545W, Rank: SEPOY, Name: EARLA SRINIVASULU, presently residing at Magutur Village & Post, ardhaveedu Mandal & Tehsil, Prakasam District, Andhra Pradesh-523333. have changed my Name from BHUPANI LAKSHMI PARVATHI to EARLA LAKSHMI PARVATHI as per affidavit dated 26-07-2025 before public Notary, Giddalur.

పత్రికా ప్రకటన

మా క్లైంట్ అయిన ఆలకుంట వసుంధర W/o రవిదేవి రాజు S.L గుడిపాడు గ్రామం, బల్లికురవ మండలం, బాపట్లజిల్లా అనువారు భార్యాభర్తలు ఇరువురు 31-07-2025 ద్విచక్ర వాహనంపై అద్దంకి వస్తుండగా సింగరకొండ- అద్దంకి మధ్యలో ద్విచక్ర వాహనం హ్యాండిల్‌కు తగిలించిన కవరు నుండి కొన్ని డాక్యుమెంట్ జారి కింద పడిపోయినవి అవి ఎవరికైనా దొరికినట్లైతే నాక్లైంటుకు గానీ, అద్దంకి పోలీసు వారికి గానీ, మాకు గాని అందించగలరు. అందులో డాక్యుమెంట్ నెంబరు 5522/1993కు సంబంధించి ఒంగోలు స్థలము పేపర్లు కలవు. మా క్లైంట్ ఆ డాక్యుమెంట్స్ ఎవరికీ గానీ, ఏ బ్యాంకులు గానీ సమస్తల్లో గానీ గతములో తాకట్టు పెట్టి ఉండలేదు. అని ఈ ప్రకటన ద్వారా తెలియ జేయుచున్నాము. డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈ చిరునామాకు అందించగలరు.

ఇట్లు
తమ విధేయుడు
యర్రమోతు రమేష్‌బాబు
అడ్వకేట్, అద్దంకి
సెల్ నెం : 9966046270

CHANGE OF NAME

I, KAKUMANI SREENIVASULU(Old Name) S/o.THIRUPATI SWAMY Resident of 4-33,Ramalayam Veedhi,Gudi Daggara,VTC: Sarvereddy Palem,Prakasam District,Andhra Pradesh. I Have changed my name as KAKUMANI SRINIVASULU(New Name) S/o.THIRUPATI SWAMY Hence after my name known as KAKUMANI SRINIVASULU(New Name) S/o.THIRUPATI SWAMY will be applicable for all purpose

ఒరిజనల్ డాక్యుమెంట్ పోయినవి

ధరణి ఫారెస్ట్రీ & ఆర్కెట్స్ లిమిటెడ్ & మేనేజింగ్ డైరెక్టర్ అయిన ప్రకాశంజిల్లా, కనిగిరి మండలం, గార్లపేటపోస్టు, పునుగోడు కాపురస్తులు అంకిరెడ్డి సంగని తండ్రి నాగిరెడ్డికి చెందిన ఒరిజనల్ దస్తావేజులకు లింకు డాక్యుమెంట్లు (ధృవ ప్రతములు) పోయినవి. లింకు దస్తావేజులు నెంబరు :646/1998 గల ధృవ పత్రములు జిరాక్సు చేయించుకునే నిమిత్తం 12-07-2025న కనిగిరిలో పోయినవి. ఈ డాక్యుమెంట్సు దొరికినవారు ఈ క్రింది చిరునామకు తెలియజేయగలరు.

ఇట్లు
అంకిరెడ్డి సంగని
తండ్రి నాగిరెడ్డి
పునుగోడు గ్రామం
కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా
సెల్ : 9440632546

సర్టిఫికెట్ పోయినది

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లి గ్రామానికి చెందిన షేక్ సాధిక్ తండ్రి మీరావలి అను నేను పదోతరగతి ఒరిజనల్ మార్కులలిస్టు నెంబర్ పిపి 296269 గల మార్కులలిస్టు జిరాక్స్ తీయించుకునేందుకు తేది 25-07-2025వ తేదిన మురారిపల్లి నుంచి యర్రగొండపాలెంకు ఆటోలో వస్తుండగా సంచిలో నుండి జారి కింద పడిపోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
షేక్ సాధిక్
తండ్రి మీరావలి
మురారిపల్లి గ్రామం
యర్రగొండపాలెం మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 6302181058

సర్టిఫికెట్ పోయినది

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లి గ్రామానికి చెందిన షేక్ సుభాని తండ్రి మీరావలి అను నేను పదోతరగతి ఒరిజనల్ మార్కులలిస్టు నెంబర్ పిపి 296265 గల మార్కులలిస్టు జిరాక్స్ తీయించుకునేందుకు తేది 25-07-2025వ తేదిన మురారిపల్లి నుంచి యర్రగొండపాలెంకు ఆటోలో వస్తుండగా సంచిలో నుండి జారి కింద పడిపోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
షేక్ సుభాని
తండ్రి మీరావలి
మురారిపల్లి గ్రామం
యర్రగొండపాలెం మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 7396834307

టెన్త్ మరియు ఇంటర్ మార్క్స్ మెమోలు పోయినవి

ప్రకాశం జిల్లా పెదచెర్లోపల్లి మండలం పెద్ద అలవలపాడు కు చెందిన గోగడి ప్రవీణ్ కుమార్ తండ్రి కృష్ణయ్య తన గ్రామం నుంచి పెద్ద చెర్లోపల్లికి మోటారు బైకుపై వెళ్తుండగా మార్గమధ్యంలో 10వ తరగతి మార్క్ లిస్ట్ నెంబర్ 0428201 మరియు ఇంటర్మీడియట్ మార్క్స్ లిస్ట్ నెంబర్ 070745173 పోయినవి. ఎవరికైనా దొరికినచో క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
గోగడి ప్రవీణ్ కుమార్
తండ్రి కృష్ణయ్య
పెద్ద అలవలపాడు,
పెద్ద చెర్లోపల్లి మండలం, ప్రకాశం జిల్లా.
ఫోన్ నెంబర్: 9666398929.

మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No.507/2019

గంగిరెడ్డి అంజిరెడ్డి .....వాది
మరియు
వెలుగు శ్రీను (Died) వగైరాలు......ప్రతివాదులు

To:
D4): బూసరి తిరుపతమ్మ, భర్త కరుణ
R/o. వెంకటాపురం గ్రామం
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. కావున మీరు తేది:14-08-2025 వాయిదా అయి ఉన్నది ఆ రోజున పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియడల మీపరోక్షమున తీర్మానించబడునని . యిందుమూలంగా తెలియపరచటమైనది.

ఒంగోలు
వాయిదా తేది:14-08-2025 ఇట్లు
యత్తపు కొండారెడ్డి
వాది తరపున న్యాయవాది
ఒంగోలు

పత్రికా ప్రకటన

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

MVOP No : 160/2024

దుగ్గనబోయిన శేఖర్ ..... పిటీషనరు
మరియు
V.వేణుగోపాల్ రెడ్డి మరియు ఇతరులు
....రెస్పాండెంట్లు

To
R1) V.వేణుగోపాల్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి,
హిందూ, వయసు 28 సంవత్సరాలు,
R/o డోర్ నెం.1- 29,రామభద్రపురం గ్రామం,
తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ MVOP లో పిటిషనరు క్లెయిమ్ నిమిత్తం రెస్పాండెంట్ల పై పిటిషన్ దాఖలు చేసినారు R1కి పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసిందిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు కావున మీరు తేదీ 12-08-2025న వాయిదా అయియున్నది ఆ రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ముప్పరాజు నాగేశ్వరరావు
న్యాయవాది, ఒంగోలు

NOTICE

UNDER ORDER 21 RULE 54(IA) CPC

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 6 /2025
in
OS No : 5/2024

Between:-
మువ్వల ధనలక్ష్మి ....DHR
మరియు
మువ్వల సుబ్రమణ్యం ... JDR

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.07-08-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసి లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :- 07-08-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

- రూ.1000 కోట్లు కేటాయించి రైతులను ఆదుకోవాలి
- పొగాకు బోర్డు ఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నా


ఆర్ఎంతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేసేందుకు చొరవ చూపాలని రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు రూ.1000 కోట్లు కేటాయించాలని, క్వింటా ధర రూ.20వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు బోర్డు ఆర్ఎం కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జూజ్జూరు జయంతి బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఈ ఏడాది వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా వర్జీనియా పొగాకు రైతులు పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు.కంపెనీలు,బోర్డు సూచనలకనుగుణంగా సాగు చేసిన రైతుకు సరైన దిగుబడులు రాలేదన్నారు.గిట్టుబాటు కూడా లభించ లేదన్నారు. వేలం కేంద్రాల్లో కొనుగోళ్లులేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు వల్ల బ్యారెన్‌కు రూ.5 నుంచి, రూ 6 లక్షలు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతాంగం ఆత్మ హత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలో ఈ పాటికే మిర్చి, నల్ల బర్లీ పొగాకు రైతులు 12 మంది వరకు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 45 శాతం బేళ్లు తిప్పి పంపడం వల్ల కొంటారో, కొనరోనని రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని లో గ్రేడ్ కొనుగోలు కు రూ 1000కోట్లు కేటాయించాలని, పెనాల్టీ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జయంతి బాబు మాట్లాడుతూ గత సంవత్సరం 140 మిలియన్ కిలోలు కొనుగోలు చేసిన యంత్రాంగం ఈ ఏడాది మరో 40 మిలియన్ కిలోలకు అనుమతి ఇచ్చినందునే సాగు చేసారని, బోర్డు చైర్మన్ 240 మిలియన్ కిలోలుగా వక్రీకరించి నట్లుగా ఆరోపించారు. బోర్డుచైర్మన్ ఇడి కంపెనీలకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపించారు. ధరలను దిగజార్చి కంపెనీలకు మేలు చేసే విధంగా బోర్డు యంత్రాంగం కుట్ర పన్నుతుందని దుయ్యబట్టారు. అనంతరం రీజనల్ మేనేజర్ శీలం రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఆగస్టు మొదటి వారం లో బోర్డు ఉన్నతాధికారుల సమావేశం ఉంటుందని, ఆ సమావేశంలో పొగాకు సమస్యను చర్చించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, నాయకులు తూబాటి శ్రీకాంత్, కిలారి పెద్దబ్బాయి,కరిచేటి హనుమంతరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు, చిలుకూరి వెంకట్రావు, పోలవరపు జనార్ధన్ రావు, దాసరి ఆంజనేయులు, నార్నే చెంచయ్య, మొలకలపల్లి కోటేశ్వరరావు, చెరుకూరి వాసు, తోకల శేషారావు,గాదె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పామూరు

స్మార్ట్ మీటర్లు ఏర్పాటును నిలుపుదల చేయకపోతే ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ తెలిపారు. స్థానిక పప్పువెంకోబరావు మీటింగ్‌హాల్‌లో సయ్యద్ గౌస్ బాషా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సమావేశం గురువారం సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ప్రజల అనుమతి లేకుండా ఇంటింటికీ స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై పెనుభారాలు మోపే విధంగా విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ పరం చేయడం సరికాదని హెచ్చరించారు. ప్రజల సొమ్ముతో వచ్చిన మౌలిక సదుపాయాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం ప్రజాహక్కుల పట్ల తీవ్ర అవమానకరమని పేర్కొన్నారు. సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం నిలిపివేయాలి. ఈపాటికే బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలి. ట్రూఅప్, ఇంధనపు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి. 2024-25 సంవత్సరాల్లో వినియోగదారుల నుంచి వసూలు చేసిన రూ.2,787 కోట్లు తిరిగి చెల్లించాలి. 2019-25 మధ్య వసూలు చేసిన అదనపు ఛార్జీలు రూ.1,500 కోట్లు ట్రూడౌన్ ద్వారా బిల్లుల్లో మినహాయించాలి. అదనపు యూనిట్ ఛార్జీలు, రూ.15,526 కోట్ల భారాన్ని రద్దు చేయాలి. అదానీతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి. ప్రమాదకర విద్యుత్ చట్ట సవరణలు తక్షణం నిలిపివేయాలి. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని తీర్మానించారు. ఈనెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నా లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ధర్నాకు సంబంధించిన కరప్రతాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కె. మాల్యాద్రి, షేక్ ఖాదర్‌బాషా, బి.నాగేశ్వరరావు, కె.శంకర్ పాల్గొన్నారు.

మార్కాపురంలో 'అనసూయ' సందడి

కమలా షాపింగ్ మాల్ ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కాలేజి రోడ్డులో ఏర్పాటు చేసిన కమలా షాపింగ్ మాల్‌ను గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సినీనటి, ప్రముఖ యాంకర్ అనసూయ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్‌లోని పట్టు, ఫ్యాన్సీ చీరల సెక్షన్‌లు, ఎత్నిక్‌వేర్, మహిళలు, పురుషులు, పిల్లల కోసం అందుబాటులో ఉన్న వస్త్రాలను పరిశీలించి సందడి చేశారు. అనంతరం అనసూయ మాట్లాడుతూ అధునాతన డిజైన్లతో వస్త్రాలను అందించడంలో అతి పెద్దదిగా కమలా షాపింగ్ మాల్ నిలవబోతోందన్నారు. పెనుగొండ సాంబారావు కుటుంబం పుట్టి పెరిగింది వస్త్ర వ్యాపారంలోనే అని తెలిపారు. సాంబారావు తనయుడు కేశవరావు ఈ ప్రాంతంలో వస్త్ర వ్యాపారంలో మంచి పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు. మార్కాపురంలో ఇంత పెద్ద షాపింగ్ మాల్‌ను కమలా యాజమాన్యం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ మాల్‌లో ఫ్యాన్సీ, కంచి, ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.కమలా షాపింగ్ మాల్ అధినేతలు కేశవరావు, పవన్‌కుమార్ మాట్లాడుతూ మార్కాపురం ప్రాంత ప్రజల ఆదరాభిమానంతో పెద్ద షాపు పెట్టినట్లు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు, ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి పాల్గొన్నారు.


వస్త్రాలంకరణలో అనసూయ


షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కందుల


జగన్‌కు ఫ్లోరైడ్ సమస్య ను వివరిస్తున్న తాతపూడి

జగన్‌ను కలిసిన 'తాతపూడి'

ప్రజాశక్తి- వెలిగండ్ల

పిసిపల్లి మండలంలో ఫ్లోరైడ్ సమస్యతో అనేకమంది కిడ్నీ వ్యాధులతో బాధపడు తున్నారని, ఈ మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చితే సమస్య తీరుతుందని వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికి విన్నవించారు. తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతపూడి సురేష్‌బాబు మాట్లాడుతూ గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు కనిగిరి నియోజకవర్గ పరిధిలోని పిసిపల్లి మండలంలో కిడ్నీ బాధితులను పరామర్శించినట్లు గుర్తు చేశారు. అనంతరం కనిగిరిలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అది జగన్‌మోహన్‌రెడ్డి పోరాటమే నని గుర్తు చేసినట్లు తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఆ మండలంలో ఇప్పటికీఉన్నారని, దానికి శాశ్వత పరిష్కారం వెలిగొండ ప్రాజెక్టును పరిధిలో పిసిపల్లి మండలాన్ని చేర్చడమేనని తెలిపారు. ఈ విషయం గురించి అసెంబ్లీలో గల మెత్తాలని జగన్‌ను కోరినట్లు సురేష్ తెలిపారు. మంచినీటి సమస్యలతో కనిగిరి ప్రాంతం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లు తెలిపారు. త్వరలో ఈ విషయాల గురించి అసెంబ్లీలో చర్చించి పోరాటం చేస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు సురేష్ బాబుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ గజ్జల వెంకట్ రెడ్డి, రాగిపిండి రామకష్ణారెడ్డి పాల్గొన్నారు.


వీల్ చైర్స్ పంపిణీ చేస్తున్న డిప్యూటీ డిఇఒ శ్రీనివాసులు

వీల్ చైర్స్ అందజేత

ప్రజాశక్తి- కనిగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని భవిత విద్యావనరుల కేంద్రాన్ని కనిగిరి డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాసులు శుక్రవారం సందర్శించారు. అనంతరం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు,బ్రెయిలీ కిడ్స్ రొలెటర్స్, చంక కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి-2 ఎంఇఒ యు. నారాయణ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కాంప్లెక్స్ చైర్మన్ జి.సంజీవి, పెద్ద ఇర్లపాడు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎస్‌కె.ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు సైమన్, గోపాలకష్ణయ్య పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ తహశీల్దారు కార్యాలయానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇన్‌ఛార్జి తహశీల్దారు పుల్లారావు ఆధ్వర్యంలో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కార్యాలయానికి ఎవరు వస్తున్నారు?, ఎవరు బయటకు వెళుతున్నారనే అంశాలపై పరిశీలించేందుకు, కార్యాలయంలో భద్రపరిచిన రికార్డు భద్రత, రాత్రుల సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తహశీల్దారు పుల్లారావు తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

టిబి పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిమ్మాయపాలెంలో గురువారం జరిగిన 104 క్యాంపులో టిబి విభాగం వందరోజుల టిబి ముక్త్ భారత్ ప్రోగ్రాం గురించి వివరించారు. సచివాలయం పరిధిలో టిబి అనుమానంగా ఉన్న ప్రతి ఒక్కరూ కళ్లె పరీక్ష చేయించు కోవాలని డాక్టర్ శ్రీ హర్ష తెలిపారు. టీబి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధికి సంబం ధించి పూర్తిగా చికిత్స ఉచితంగా అందించనున్నట్లు తెలి పారు. టిబి వ్యాధికి మందులు వాడే క్రమంలో నిక్షయ్ పోషణ యోజన నిమిత్తం చికిత్స వాడు కాలంలో ప్రతినెల రూ.వెయ్యి చొప్పున రోగి ఖాతాకు జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిపిఎం జిల్లా కోఆర్డినేటర్. టీబి యూనిట్ సూపర్వైజర్ రాజశేఖర్, ఎఫ్ఎస్, పిహెచ్, ఎంఎల్హెచ్పి, ఈఎన్ఎంలు, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


టిసిఎస్ ధృవీకరణ ప్రతం అందుకుంటున్న దృశ్యం

పుస్తకాలకు నిధులు మంజూరు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు టాటా కన్సల్టెన్సీ కంపెనీ రు.2.00 లక్షల విలువైన పుస్తకాల నిధులు బహూకరించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల టాటా కన్సల్టెన్సీ కంపెనీ (టిసిఎస్) రు.2 లక్షల విలువైన పుస్తకాలను సిఎస్ఆర్ నిధుల నుండి కళాశాలకు బహూకరించినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. ఆధునిక సాంకేతికతైన జావా, ఒరాకిల్, డేటా స్ట్రక్చర్స్, డేటా బేస్ మేనేజ్మెంట్ గురించి ఆధునిక పుస్తకాలు బహూకరించినట్లు తెలిపారు. ఇటీవల టిసిఎస్ కంపెనీలో జరిగిన సమావేశంలో ఈ పుస్తకాలను కళాశాల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఎస్ఇ హెచ్ఓడి పి హరిణి, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్వి రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, అభినందనలు తెలిపారు.


రచయిత ప్రేమ్చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రేమ్చంద్కు ఘన నివాళి

ప్రజాశక్తి - వేటపాలెం

జీవితం సమస్యల్లో ఉందని, జీవించడం ఆపకుండా ముందుకు సాగిపోవాలన్న తపన కలిగి ఉండటమే జీవితం అన్న హిందీ నవలా చక్రవర్తి మున్షీ ప్రేమచంద్ జయంతిని మండలంలోని పందిళ్లపల్లి జెడిపి ఉన్నత పాఠశాల్లో గురు వారం నిర్వహించారు. ప్రేమ్ చంద్ చిత్రపటానికి ప్రధానో పాధ్యాయులు తలమల దీప్తి పూల మాలతో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు హిందీ ఉపాధ్యాయు లు శంఖం లలితా పరమేశ్వరి, బుద్ధి ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ ప్రేమ్చంద్ రచనలు స్వాతంత్ర్య మానికి స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. సమాజంలో అన్యాయాలను తీవ్రంగా ఖండించారని, చిన్న పదంలో సముద్రమంత అర్థా న్ని తెలియచేస్తూ రచన శైలిలో కొత్త ఒరవడి సృష్టించారని అన్నారు. మనస్సుకు హత్తుకునేలా వారి రచనలు ఉండేవని అన్నారు. సాహిత్యానికి ఎనలేని కృషి చేశారని అన్నారు.

మందుబాబులకు వినూత్న శిక్ష

● డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో హాజరైన పది మంది ● కమ్యూనిటీ సేవగా 3 రోజులు కోర్టు ఆవరణలో శుభ్రం చేయాలని న్యాయమూర్తి తీర్పు

ప్రజాశక్తి - చీరాల

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉన్నప్పటికీ సామాజిక స్ఫూర్తితో వినూత్నంగా శిక్ష విధిస్తూ చీరాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె కాత్యాయని న్యాయవాదులు, ప్రజల దృష్టిని ఆకర్షించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పోలీసులకు పట్టుబడి గురువారం కోర్టుకు హాజరైన 10 మందికి కమ్యూనిటీ సేవగా కోర్టు ప్రాంగణంలో మూడు రోజుల పాటు సమయపాలన పాటిస్తూ శుభ్రత పనులు చేయాలని ఆదేశించారు. ఈ విషయంపై కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొరవ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 30న చీరాల పట్టణ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో సుమారు 10మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు


కోర్టు ఆవరణ శుభ్రం చేస్తున్న మందుబాబులు

నడుపుతుండగా పట్టుబడినట్లు తెలిపారు. కేసు విచారణ నిమిత్తం కోర్టులో హాజరైన వారిలో పలువురు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని న్యాయమూర్తికి విన్నవించారు. దీంతో వారి ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు కమ్యూనిటీ సేవ చేయాలని జడ్జి జె కాత్యాయని ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ మేరకు వారంతా కోర్టు ప్రాంగణాన్ని మూడు రోజుల పాటు ఉదయం 10నుండి సాయంత్రం 5 గంటల వరకూ శుభ్రంగా ఉంచాల్సి ఉంటుందని ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. అయితే సమయానికి హాజరుకాని వారికి జరిమానాతో పాటు 15 రోజుల జైలుశిక్ష విధిస్తామని, మళ్లీ ఇలాంటి చర్యకు పాల్పడితే మూడు నెలల వరకు జైలు శిక్ష తప్పదని న్యాయమూర్తి హెచ్చరించారు. న్యాయ వ్యవస్థ సామాజిక స్పృహను చాటే విధంగా న్యాయమూర్తి కాత్యాయనీ తీసుకున్న నిర్ణయం అందరికీ గుణపాఠంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి బాధ్యతాయుతమైన తీర్పుల వల్ల సమాజంలో మార్పు సంభవిస్తుందని బార్ అసోసియేషన్ తరపున న్యాయమూర్తికి అభినందనలు తెలిపారు.

రైతులకు వెన్నుదన్నుగా నిలవాలి

పిఎసిఎస్ చైర్మన్ల ప్రమాణ స్వీకార సభలో శాసన సభ్యులు నరేంద్రవర్మ


తూర్పు బాపట్ల పిఎసిఎస్ చైర్మన్ హరిచంద్రప్రసాద్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలను పరిపుష్టం చేసి రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచేందుకు పిఎసిఎస్ చైర్మన్లు, సభ్యులు కృషి చేయాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలం లోని కంకటపాలెం, జమ్ములపాలెం, తూర్పు బాపట్ల పిఎసిఎస్ చైర్మన్లు, సభ్యులతో గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. అయా సొసైటీల ప్రాంగణంలో గురువారం జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. పడమర బాపట్ల పిఎసిఎస్ చైర్మన్ తాతా హరిచంద్ర ప్రసాద్, సభ్యులు పల్లప్రోలు శంకరరావు, కోకి హరి బాబురెడ్డి, కంకటపాలెం పిఎసిఎస్ చైర్మన్ నక్కల వీర రాఘవయ్య, సభ్యులు పులిపాటి జేమ్స్, తాడిశెట్టి కృష్ణ మూర్తి, చెరువు జమ్ములపాలెం పిఎసిఎస్ చైర్మన్ చెన్నుపాటి కిషోర్ బాబు, సభ్యులు నంగనం సుబ్బ రాజు, జంగా గాబ్రియేలుతో ప్రమాణం స్వీకారం చేయించారు. సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలతో పాటు ఎరువులు, వ్యవసాయానికి అవసరమైన అధునాతన పరికరాలు సొసైటీల ద్వారా అందజేయను న్నట్లు తెలిపారు. వీటి నిర్వహణలో సొసైటీ చైర్మన్లు, సభ్యులు ప్రధాన భూమిక వహించాలని అన్నారు. కార్య క్రమాల్లో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, తాతా జయప్రకాష్ నారా యణ, ముక్కామల శివ, జనసేన ఇన్చార్జి నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల ఎఎంసి మాజీ చైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబశివరెడ్డి, పమిడి భాస్కర రావు, గొలపల శ్రీనివాసరావు, జమ్ములపాలెం నాయ కులు కరణం బలరాం, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, నందిరాజుతోట అధ్యక్షుడు కందుల బాలకోటేశ్వరరావు, తూర్పు బాపట్ల, జమ్ములపాలెం, కంకటపాలెం సొసైటీల కార్యదర్శులు కర్రీ చంద్రమౌళి, గడ్డిపాటి రవిచంద్ర, కందెపు పద్మజ పాల్గొన్నారు.


జమ్ములపాలెం చైర్మన్, సభ్యులతో నరేంద్రవర్మ


కంకటపాలెం సొసైటీ చైర్మన్ నక్కలు వీర రాఘవయ్య


ఇన్వర్టర్ బహుకరిస్తున్న పత్తి వెంకట సుబ్బారావు

పంచాయతీకి ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - వేటపాలెం

వేటపాలెం పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్నుల వివరాలు ఆన్లైన్ చేసేందుకు కార్యాలయంలో విద్యుత్ అంతరాయం వల్ల ఇబ్బందిగా ఉన్నదని పట్టభద్రుల సంఘం అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావుకు పంచాయితీ కార్యదర్శి బాలిగ సురేంద్ర తెలిపారు. పంచాయితీ సిబ్బంది సమస్యను దృష్టిలో పెట్టుకుని పట్టభద్రుల సంఘం తరపున ఇన్వర్టర్ను పంచాయితీకి గురువారం బహుకరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు జాగాబత్తుని పోతురాజు, దోగుపర్తి బాలకృష్ణ, షేక్ షమ్మీ, చైనా రాజేష్, పత్తి శరత్ కుమార్, పూటుకూరి శ్రీమన్నారాయణ, పూటుకూరి లక్ష్మణస్వామి పాల్గొన్నారు.


టంగుటూరి పద్మజను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు విరామం లేదు

ప్రజాశక్తి - పంగులూరు

ఉపాధ్యాయులుగా పనిచేసిన వారికి రిటైర్మెంట్ సహజమే అయినప్పటికీ ఈ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తూ మార్గదర్శకులుగా పనిచేస్తూ ఉంటారని, వీరికి విరామం అంటూ లేదని, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ సభలో పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల్లో సాంఘి క శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేసిన టంగుటూరి పద్మజ, షేక్ నబి రసూల్ గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన సన్మాన సభకు హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ బండారుపల్లి రమేష్, మాజీ హెచ్ఎం కొప్పో లు రమాదేవి, మరి కొందరు ఉపాధ్యాయులు మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. రాజకీ యాలు, కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా పనిచేసే అందరి అభ్యున్నతికి, సమాజ మార్పుకు ప్రయత్నించేదే ఉపాధ్యాయ వృత్తిని చెప్పారు. విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యా యులకు కనిపిస్తుందని, కుటుంబాన్ని పక్కనపెట్టి విద్యార్థుల కోసం పనిచేసిన ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారని అన్నా రు. ఉపాధ్యాయినిగా రిటైర్మెంటైన భావి జీవితం సమాజం కోసం పనిచేయాలని అన్నారు. అప్పుడే ఉపాధ్యాయ వృత్తికి వన్నె వస్తుందన్నారు. అనంతరం టంగుటూరి పద్మజ, షేక్ నబి రసూల్ను ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు ఉపాధ్యాయులు కలిసి రూ.20వేల విలువైన ఇన్వర్టర్ను పాఠశాలకు బహుకరిం చారు. కార్యక్రమంలో భాస్కర మూర్తి, దుర్గాప్రసాద్, ఆర్ శ్రీనివాసరావు, కంకణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దారు

బాలికల విశ్రాంతి గది ఏర్పాటుకు రూ.30వేల విరాళం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలోని కొల్లా వీర వసంతరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత ఎనిమిదేళ్లుగా పాఠశాల సహాయకులు (గణితం)గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న తిరుమలశెట్టి వెంకట కృష్ణ ప్రసాద్ (టివికె ప్రసాద్)కు పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. సభకు హెచ్ఎం రాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో ప్రసాద్ మాట్లాడుతూ 36ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించి ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్ తీర్చిదిద్దడం ఆనందంగా ఉందన్నారు. సభాధ్యక్షులు, హెచ్ఎం మున్నంగి రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయడం విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి బాధ కలిగించే విషయమైనప్పటికి ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని అన్నారు. తన ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యార్థినుల కోసం తన సొంత నిధులు రూ.30వేలతో విశ్రాంతి గది ఏర్పాటు చేయడం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అనంతవరం ఉప సర్పంచ్ షేక్ శ్రీనివాస్ బాబు, ఇంగ్లీష్ ఉపాధ్యా యులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉషారాణి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తుర్లపాటి శ్రీనివాస్, కార్యదర్శులు హరిదాసులు శ్రీనివాసరావు, మాలకొండ సాంబశివరావు, సన్మానం గ్రహీత భార్య శ్రీదేవి, కుమారుడు సృజన్, కుమార్తె సౌమ్య, పూనూరు జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, యోహాన్, చల్ల శ్రీనివాసరావు, రామమోహనరావు, జి శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు విజయ్, ఆనందరాజు, పండు నరేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులాల్లో
సీట్ల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ప్రకాశం జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లాకో ఆర్డినేటర్ డి జయ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు చీమకుర్తిలో పదో తరగతి -6, సీనియర్ ఇంటర్-8, సింగరాయకొండలో జూనియర్ ఇంటర్ - 19, సీనియర్ ఇంటర్ - 22, కంభంలో సీనియర్ ఇంటర్ - 13, దూపాడులో జూనియర్ ఇంటర్ - 30, సీనియర్ ఇంటర్ - 28, మార్కాపురంలో సీనియర్ ఇంటర్ - 6, కొండపిలో సీనియర్ ఇంటర్ - 5, రాచెర్లలో 10వ తరగతి - 4, సీనియర్ ఇంటర్ - 10 ఖాళీలు ఉన్నాయ న్నారు. కాగా బాలురకు సంబంధించి వెలుగొండలో 5వ తరగతి - 31, 10వ తరగతి - 10, జూనియర్ ఇంటర్ - 12, సీనియర్ ఇంటర్ - 45, అర్ధవీడులో 5వ తర గతి - 27, 10వ తరగతి - 7, జూనియర్ ఇంటర్ - 37, సీనియర్ ఇంటర్ - 47, దర్శి లో 10వ తరగతి - 9, సీనియర్ ఇంటర్ - 9, కురిచేడు లో 10వ తర గతి- 11 విద్యార్థులు తగిన సర్టిఫికెట్లతో సంబంధిత స్కూల్ ప్రిన్సిపాళ్లను ప్రత్యక్షంగా సంప్రదించాలని సూచించారు.

క్వాంటం రీసెర్చ్‌పై
క్విస్, క్యూరేస్ మధ్య ఒప్పందం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమర్జింగ్ టెక్నాలజీ అయిన క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లే విధంగా న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ క్వాంటం రీసెర్చ్ సెంటర్ క్వాంటం రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌తో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుంది. క్వాంటం కంప్యూటింగ్, పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీ, క్వాంటం సెన్సింగ్, క్వాంటం కమ్యూనికేషన్, ఏఐ ఇంటిగ్రేషన్ తదితర అంశాల్లో సంయుక్తంగా పరిశోధన చేసేందుకు రెండు సంస్థల మధ్య ఎంవోయూ జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. క్యూఆర్‌సిఇతో ఒప్పందం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఎంవోయూ చేసుకోవడంపై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి ఆనందం వ్యక్తం చేశారు.

2831 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పొగాకు కొనుగోళ్లు నానాటికీ పడిపోతున్నాయి. గత నెలన్నరగా వేలం కేంద్రాల్లో వివిధ సాకులు చూపి ఎక్కువ శాతం పొగాకు నోబిడ్ చెబుతున్నారు. గురువారం నాడు 2831 బేళ్ళ (39 శాతం) తిరస్కరించారు. రెండు రీజియన్స్ పరిధిలో 7267 బేళ్ళ ఆక్షన్ కి రాగా 4436 బేళ్ళు అమ్ముడుపోయాయి. నల్ల రేగడి నేలల పరిధిలోని ఒంగోలు 1, 2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాల్లో 3767 బేళ్ళ ఆక్షన్ కు తేగా 2382 బేళ్ళు కొనుగోలు చేశారు. ఇక్కడ 1385 (36.76 శాతం) బేళ్ళ తిరస్కరించారు. కిలో కనిష్ట ధర రూ.159 కాగా గరిష్ట ధర రూ.281 పలికింది. సగటున కిలో రూ.225.62 పలికింది. కాగా లైట్ సాయిల్ పరిధిలో పొదిలి, కనిగిరి, కందుకూరు 1, 2, కలిగిరి, డిసి పల్లి కేంద్రాల్లో 3500 బేళ్ళ ఆక్షన్‌కు తేగా 2054 బేళ్ళ కొనుగోలు జరగ్గా 1446 (41.31 శాతం) బేళ్ళ తిరస్కరించారు. ఇక్కడ కిలో గరిష్ట ధర రూ.280 కాగా కనిష్ట ధర రూ.150కి దిగజారింది. సగటున కిలో రూ 234.66 పలికింది.

ఫిజియోథెరపిస్టుల నియామకం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని భవిత కేంద్రాలలో ఫిజియోథెరపిస్టులు గా హైర్ బేసిస్ మీద పనిచేసేందుకు ఎంపికయిన వారికి గురువారం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం నాగిరెడ్డి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. జిల్లాలోని కారంచేడు భవిత కేంద్రంలో మంజుల, ఇంకొల్లు, జె పంగులూరు మండలాలకు భాషాదేవి, చుండూరు, చెరుకుపల్లి, కొల్లూరు మండలాలకు ప్రశాంత్, నగరం, రేపల్లె, నిజాంపట్నం మండలాలకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు.

పి-4 కార్యక్రమంలో
'మార్గదర్శకులు' మధ్యలో వైదొలగొచ్చు..

- వారికి స్వేచ్ఛ ఉంటుంది..
- బంగారు కుటుంబం ఆర్థికంగా కొంత మెరుగుపడే వరకు ఆదుకోవాలి
- కలెక్టర్ జె. వెంకట మురళి


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పి4 కార్యక్రమంలో మార్గదర్శకులు ఆందోళనకు, అపోహకు గురికాకూడదని, వారికి స్వేచ్ఛ ఉంటుందని, వారు మధ్యలో మార్గదర్శకునిగా వైదొలగవచ్చని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం విజయవంతమయ్యేం దుకు జిల్లాలో వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, గ్రానైట్ మైనింగ్, కటింగ్, పాలిషింగ్, చేపలు, రొయ్యల హేచరీలు, చేనేత, రిసార్ట్ యజమానులు, ఐటిసి అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులుగా నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలన చేసి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గానూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలుగు సమాజానికి సంబంధించి ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అత్యధిక ధనవంతులు 10 శాతం ఎవరైతే ఉంటారో వారు అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేదలను అట్టడుగు స్థాయి నుండి పైకి తీసుకురావలనేది లక్ష్యమన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబానికి ఒకసారి సహాయం చేస్తా అనే విధంగా కాకుండా, ఆ కుటుంబం ఆర్థికంగా కొంత మెరుగుపడే వరకు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి విడత కింద 10 శాతం మంది బంగారు కుటుంబాలను మాత్రమే దత్తత కింద నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. జిల్లాలోని చెరుకుపల్లి లో యానాది కుటుంబాలను తాను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఆ కుటుంబాలకు రూ.65 వేలు సొంత డబ్బులు ఇచ్చినట్లు చెప్పారు. ఆ కుటుంబంలోని వారికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం జరిగిందని, వారి జీవనోపాధికి ప్రభుత్వం ద్వారా రుణాలు మంజూరు చేయడమైందని తెలిపారు. మార్గదర్శకుల వివరాలను రూరల్ లో ఎంపీడీవోలకు, అర్బన్‌లో మున్సిపల్ కమిషనర్లకు ట్యాగ్ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సిపిఓ, పిడి డిఆర్డిఏలకు సూచనలు జారీ చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులను కలిసి ఈ కార్యక్రమంలో వారు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఈ విషయమే ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మార్గదర్శకులకు ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు ఉంటుందని, వారికి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షాలేం రాజు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, మత్స్యశాఖ డిడి జి.దేవుడు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ అమీర్ బాషా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిఎం డిఐ సి రామకృష్ణ, ఎడి మైన్స్ రామచంద్ర, వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థ యజమానులు పాల్గొన్నారు.


కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేతలు

దిష్టిబొమ్మ దహనం కేసులో
కోర్టుకు హాజరు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం కేసులో ఒంగోలు కోర్టుకు కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం హాజరయ్యారు. కేంద్రం లోని బిజెపి నేతలు 2020 అక్టోబర్‌లో రాహుల్‌గాంధీని అకారణంగా దూషించడాన్ని నిరసిస్తూ ఒంగోలు, సుందరయ్య భవన్ రోడ్డులోని బిజెపి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలియజేశారు. మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారని ఆరోపిస్తూ బిజెపి నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు ఒంగోలు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదయింది. ఈ కేసులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్, రాష్ట్ర ఎస్సీ విభాగం కో ఛైర్మన్ ఉద్దండి మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, ఆదినారా యణరెడ్డి, కొప్పోలు సుబ్బారావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగల పూడి బుజ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకోబు ఒంగోలు కోర్టుకు హాజరయ్యారు.

ఆ బేళ్లు బాగలేవు..కొనొద్దు..

వేలం అధికారి తీరుతో పొగాకు కొనుగోళ్లకు ఆటంకం

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బేళ్ల కొనుగోళ్లకు వేలం అధికారే ఆటంకంగా నిలిచిన ఘటన గురువారం జరిగింది. వ్యాపారులు పొగాకు కొనుగోలు చేస్తున్న సందర్భంగా ఒక రైతుకు సంబంధించిన పొగాకు బేళ్ళు బాగలేవని, అవి కొనొద్దు అని సాక్షాత్తు వేలం నిర్వహణ అధికారి చెప్పడంతో రైతులకు, అధికారికి వాగ్వాదం జరిగింది. వేలం నిర్వహణ అధికారి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. ఎవరివి కొనాలో.. ఎవరివి కొనకూడదో నిర్ణయిస్తూ నియంతలా మారాడని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొదిలి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన శాతరాజు చంద్రశేఖర్ ఆరు బేళ్లను వేలానికి పెట్టాడు.


వేలం అధికారిని ప్రశ్నించినందుకు రైతు చంద్రశేఖర్‌ను బయటకు పంపిస్తున్న సిబ్బంది

వేలంలో పాల్గొన్న వ్యాపారులు వాటిని కొనేందుకు సిద్ధపడగా వేలం నిర్వహణ అధికారి అడ్డుతగిలి.. ఇవి బాగాలేవని చెప్పడంతో చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'మీరు ఎందుకు అడ్డు తగులుతున్నారు..' అని ప్రశ్నించాడు. దీంతో వేలం అధికారి నీవు బయటికి వెళ్లాలంటూ హెచ్చరించడంతో 'ప్రశ్నిస్తే బైటికి వెళ్ళమంటారా.?' అని అడిగాడు. ఈ సందర్భంగా మద్దతుగా కొందరు రైతులు కూడా మాట్లాడటంతో వేలం అధికారికి, రైతులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. వేలం అధికారి రైతుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించడంతో వారు నిరసన వ్యక్తం చేశారు. వ్యాపారులు కొంటుంటే అడ్డుపడ్డ వేలం అధికారిపై చంద్రశేఖర్ టూబాకో బోర్డు ఛైర్మన్ చిడిపోతుల యశ్వంత్ కుమార్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. చివరికి వ్యాపారస్తులను బతిమాలి తన బేళ్లను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

టిడిపి దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

ప్రజాశక్తి-దర్శి

ఆగస్టు రెండున అన్నదాత సుఖీభవ ప్రారంభానికి విచ్చే స్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లు, జన సమీకరణ సమీ క్షించేందుకు తెలుగుదేశం పార్టీ దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ గురువారం దర్శిలోని వారి నివాసంలో కార్యకర్తలు, నాయకులతో సమీక్షిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, యువకులు ఉత్సాహంగా సిఎం పర్యటనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తొలిసారిగా దర్శి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి ఘనస్వాగతం పలకాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. దర్శి ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను సిఎం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఇది ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానన్నారు.


గొట్టిపాటి లక్ష్మీ

స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రజలను మోసం చేయడమే : సిపిఎం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

అదాని కోసమే రాష్ట్ర ప్రభుత్వం పేదపై విద్యుత్ భారాలు మోపుతోందని సిపిఎం నాయకులు కె శరత్ అన్నారు. 'స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తే అడ్డుకోండి' అనే నినాదంతో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలు, భారాలు ప్రజలకు వివరించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు పగులకొట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్ ఇప్పుడెందుకు నోరు మెదపడంలేదని నిలదీశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. మొండిగా స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజల పక్షాన సిపిఎం అడ్డుకుంటుందని హెచ్చరించారు. స్థానిక పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధు, వలి, సురేష్, నాని, రాజ్ పాల్గొన్నారు.

అద్దంకి : విద్యుత్ చార్జీల నిలువు దోపిడీని పెంచే ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, ప్రజలను చైతన్యవంతం చేయటం ద్వారా విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఈనెల 5న జరిగే నిరసనను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక అంబేద్కర్ భవన్లో జరిగిన ప్రజా రంగాల రౌండ్ టేబుల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఎఐటియుసి నాయకులు కెఎల్‌డి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు, ఆర్ఎంపి వైద్యుల సంఘం, క్లాత్ మార్కెట్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఐక్యవేదిక, ఫ్రూట్ వెండర్స్ అసోసియేషన్‌ల ప్రతినిదులు హాజరయ్యారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ద్వారా రాబోయే రోజుల్లో ప్రజలను లూటీ చేసే సాధనంగా మారనుందని అన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 5న జరిగే నిరసనలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జ్యోతి రమేష్, పి రవి, ఆర్ కోటేశ్వరరావు, ఈ నాగేశ్వరరావు, నాగసూరి శ్రీనివాసరావు, కె రఘు చంద్, తంగిరాల వెంకటేశ్వర్లు, బి విజయకుమార్, పెద్దవలి పాల్గొన్నారు.

కొల్లూరు : స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించడం అనే ఆలోచన వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండలంలోని క్రాప గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, బొనిగల సుబ్బారావు గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లను గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చి తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలు పెంచి రూ.32వేల కోట్లు ప్రజలపై భారం వేసిందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లపై ఆరోపణలు చేసి స్మార్ట్ మీటర్లు పగలకొట్టమని లోకేష్ పిలుపునిచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని అన్నారు. రాజు, సుజాత, శ్రీను, రాజకుమారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు



కొల్లూరు క్రాపలో కరపత్రాలు పంచుతున్న టి కృష్ణమోహన్




చైర్మన్ సాంబశివరావును సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

చైర్మన్ సాంబశివరావుకు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

మునిసిపల్ చైర్మన్ మించాల సాంబ శివరావును రెడ్ క్రాస్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాల గూర్చి తెలుసుకుని అభినందనలు తెలిపారు. మంచి కార్యక్రమాలకు తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు.



మాట్లాడుతున్న బండ్ల అంకయ్యశెట్టి

కామర్స్ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

సమకాలీన ప్రపంచంలో ఎంపిసి, సీఈసీ కామర్స్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని బండ్ల బాపయ్య విద్యా సంస్థల అధ్యక్షులు బండ్ల అంకయ్యశెట్టి అన్నారు. స్థానిక బిబిహెచ్ జూనియర్ కళాశాల్లో చెన్నైకి చెందిన ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో కామర్స్ కోర్సులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ కోర్సుల్లో పట్టున్న విద్యార్థులు బ్యాంకింగ్, అకౌంట్స్ రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు.



కొరియర్‌ను ప్రారంభిస్తున్న సిఐ సుబ్బరాజు

కొరియర్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజలు అంతర్జాతీయ కొరియర్ సేవలు ప్రారంభించడం మంచి పరిణామమని సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు అన్నారు. పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో కొరియర్ సేవలు గురువారం ప్రారంభించారు. ప్రజలకు సేవ చేసినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని అన్నారు. విదేశాలకు అతి తక్కువ వేగవంతమైన సేవులు ఇవ్వడమే ప్రధానమైన లక్ష్యంగా తీసుకోవాలని అన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌదీ, కువైట్, సింగపూర్, కత్తర్ వంటి దేశాలకు దుస్తులు, మందులు, పచ్చళ్ళు ఇతర సామాగ్రి అతి తక్కువ ఖర్చుతో పంపించడానికి తమ వంతు కృషి చేస్తామని యాజమాన్యం గోరంట్ల బాబురావు తెలిపారు. కార్యక్రమంలో మానం మురళీమోహన్ దాసు, సందిరెడ్డి శ్రీనివాసరావు, యనికపాటి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేకు రైతులు సహకరించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకోవాలని తహశీల్దారు సుశీల సూచించారు. మండలంలోని కుచ్చెళ్ళపాడులో రీ సర్వేపై అధికారులు, రైతులతో సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే ద్వారా అపరిస్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో రైతుల సర్వే సిబ్బందికి రైతుకు సంబంధించిన భూ పత్రాల నకళ్ళను సమర్పించి రికార్డులకు అనుగుణంగా భూమి ఉన్నదా? లేదా అనే అంశాలు సరిచూసుకొని పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి, గ్రామ సర్వేయర్లు, విఆర్ఒలు పాల్గొన్నారు.

నేపథ్య గాత్రానికి మహమ్మద్ రఫీ నిఘంటువు

ప్రజాశక్తి - బాపట్ల

మహమ్మద్ రఫీ చలనచిత్ర నేపద్య గాత్రానికి ఒక నిఘంటువని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కొనియాడారు. మహమ్మద్ రఫీ 45వ వర్థంతి సందర్భంగా సాహితీ భారతీయం ఆధ్వర్యంలో పట్టణంలో జమేదారు పేటలో జరిగిన కార్యక్రమంలో రఫీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహమ్మద్ రఫీ పలు తెలుగు చలనచిత్రాలకు నేపథ్యగానంతో తెలుగు సంగీత ప్రియులను మైమరపింప చేశారని అన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ మొహమ్మద్ రఫీ 17 భాషల్లో పాటలు పాడారని అన్నారు. 6 ఫిలిం ఫేర్ అవార్డులు సాధించారని అన్నారు. ఆదం షఫీ, రావూరి నరసింహవర్మ, మద్రి మాల్యాద్రిరావు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాళిదాసు పాల్గొన్నారు.



రఫీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు రోటరీ కృషి

- సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన రోటరీ
- ప్రమాణ స్వీకారం సందర్భంగా 'ప్రజాశక్తి'తో అధ్యక్ష, కార్యదర్శులు

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామీణ ప్రాంత ప్రజల జీవన విధానంలో మార్పులు తెచ్చేందుకు రోటరీ సేవా కార్యక్రమాలు చేస్తుందని రోటరీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు రిటైర్డు ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల వీరనారాయణ, రిటైర్డు సైంటిస్ట్ రాయిని రామారావు అన్నారు. మండలంలో రోటరీ క్లబ్ ఏర్పడి 17 ఏళ్లు పూర్తి చేసుకుని 18వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని అన్నారు. 2008లో మండలంలో ప్రారంభించిన రోటరీ క్లబ్ ఏటేటా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ నేడు 18వ వసంతంలోకి అడుగు పెట్టిందని అన్నారు. తోపుడు బళ్ళు, కుట్టు మిషన్లు ఇచ్చామని చెప్పారు. వీటి ద్వారా ఆయా కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థినిలకు సైకిళ్ళు, వికలాంగులకు వీల్ చైర్లు సమకూర్చామని చెప్పారు. రోటరీ క్లబ్‌కు సొంత భవనం నిర్మించామని అన్నారు. దాతల సహకారం కూడా ఉందని వీరరాఘవయ్య చెప్పారు. రోటరీ భవన్ దగ్గర జాగర్లమూడి నాగేశ్వరరావు సహకారంతో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు పాఠశాలల్లో, పంగులూరు, కొప్పెరపాడు, కోటపాడు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని అన్నారు. అసిస్ట్ సంస్థ ఇచ్చిన వాటర్ ప్లాంట్‌ను పంగులూరు పాల కేంద్రం దగ్గర ఏర్పాటు చేశామన్నారు. కరోనా కాలంలో ప్రజలకు మాస్కులు, ఆక్సిజన్ యూనిట్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. శంకర్ నేత్ర వైద్యశాల, అందత్వ నిర్మూలన సంస్థ సహకారంతో 15వేల మందికి కంటి ఆపరేషన్లు చేయించామని అన్నారు. పంగులూరులో డాక్టర్ బండారుపల్లి రమేష్ ఆర్థిక సహకారంతో పిండ ప్రధాన షెడ్డులు నిర్మించామని చెప్పారు. గ్రామస్తుల సహకారంతో రూ.20 లక్షలతో పసుపు, కుంకుమ స్నానాల ఘట్టం నిర్మిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ క్యాంప్స్ రీజనల్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, ట్రెజరర్ షేక్ కాలేషావలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బత్తుల వీరనారాయణ, రామారావు

నేడు రోటరీ నూతన పాలకవర్గం ప్రమాణం

రోటరీ క్లబ్ 18వ పాలకవర్గం ప్రమాణ స్వీకారం స్థానిక నెహ్రూ విగ్రహం సెంటర్లో శుక్రవారం జరుగుతుందని రోటరీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల వీరనారాయణ, రిటైర్డు సైంటిస్ట్ రాయిని రామారావు తెలిపారు. ఉపాధ్యక్షులు చిలుకూరి ప్రసాద్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ గుర్రం ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ రావూరి రంగారావు, ట్రెజరర్ షేక్ కాలేషావళి, మెడికల్ క్యాంపు రీజినల్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, క్లాసిఫికేషన్ ఆంధ్ర రీజనల్ చైర్మన్ గరిమిడి జగన్మోహనరావు తోపాటు మరో 11 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణం స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న బత్తుల వెంకటరావు

రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు పిఎసిఎస్ అధ్యక్షునిగా బత్తుల వెంకటరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వెంకట్రావు తోపాటు సభ్యులు చింతలచెరువు రూబేన్, బైట మంజులూరుకు చెందిన బత్తుల వెంకటరావు ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకటరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. సకాలంలో పంట రుణాలు, అందించడం వంటి పనులు చేపడతామని అన్నారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు చింతల సహదేవుడు అధ్యక్షతన జరిగిన సభలో టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, జిల్లా డైరీ మాజీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, జాగర్లమూడి వారిపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు అల్లంలేని బ్రహ్మానంద స్వామి, కోటపాడు పిఎసిఎస్ అధ్యక్షులు రావుల సింగరకొండ, నార్నె సుబ్బారావు, గుర్రం ఆదిశేకర్, అశోక్, శివరాజు, ఓబుల్‌రెడ్డి, వలపర్ల సుబ్బారావు, ఆదిరెడ్డి, చంద్రశేఖర్, మస్తాన్వలి, జగన్మోహనరావు, శ్రీనివాసరెడ్డి, సీఈఓ ఏల్చూరి శ్రీనివాసరావు, శ్రీరామ్ మూర్తి, సత్య వర్ధన్‌రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ధృవీకరణ ప్రతాలు అందజేస్తున్న బి అశోక్‌కుమార్

ధృవీకరణ పత్రాలు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

యువత చదువుతోపాటు నైపుణ్యం కలిగిన కోర్సులు నేర్చుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని కట్ట రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ బి అశోక్ కుమార్ అన్నారు. ఎపి ప్రభుత్వ భాషా సాంస్కృతిక సౌజన్యంతో శిల్పం, చిత్రలేఖం నందు నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్, జ్ఞాపికలు, అవార్డులు అందించారు.

కౌలు ధరలు తగ్గినా... సాగు చేయలేం..

- నల్లబర్లీ పొగాకుతో కౌలు రైతులకు నష్టాలు
- గిట్టుబాటు ధర రాని పంటలు
- కౌలుకు చేసేందుకు ముందుకు రాని పేదలు

ప్రజాశక్తి - పంగులూరు

ఏడాదికేడాదికి విపరీతంగా పెంచుకుంటూ పోతున్న కౌలు రేట్లు ఒక్కసారిగా పతనమయ్యాయి. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సగం కూడా లేదు. ప్రతి ఏటా కౌలు భూమి కోసం పోటీపడి పరుగులు తీసే కౌలు రైతులు ఆ ఊసే ఎత్తకపోవడంతో భూ యజమానులకు సమస్యగా మారింది. తమ భూములు ఎవరూ కౌలుకు తీసుకోకపోతే బీడు పడిపోతాయని ఆందోళన చెందుతున్నారు. కొంత మంది భూ యజమానులైతే పెట్టుబడి కూడా తామే ఇస్తామని, తమ భూములు కౌలుకు తీసుకోమని అడుగుతున్నట్లు చెబుతున్నారు. కౌలు రైతులు మాత్రం గతేడాది నల్లబర్లి పొగాకు వేసి బాగా నష్టపోయామని, ఇప్పటికీ ఇల్ల దగ్గర పొగాకు నిలువలు ఉన్నాయని, పొగాకు అమ్ముడు పోకపోవడంతో కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోయామని చెబుతున్నారు. పిల్లల ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో కౌలు వ్యవసాయం చేయలేమని చెబుతున్నారు. గత మూడేళ్లుగా మిర్చి, శనగ, పత్తి పంటలలు రైతులను నష్టాల ఊబిలోకి నెట్టేశాయి. మిర్చి, శనగ పంటలు ఇప్పటికీ కోల్డ్ స్టోరేజీల్లో మగ్గుతానే ఉన్నాయి. ప్రభుత్వం కౌలు రైతులు పట్ల వివక్ష చూపుతుందని, కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చే పంట నష్ట పరిహారాలు, సబ్సిడీలు, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటప్పుడు కౌలు వ్యవసాయం చేసి ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. భూ యజమానులు కనీసం కౌలు రైతుకు వాళ్లు సాగు చేసే భూమి సర్వేనెంబర్ గాని, భూమి పాస్ పుస్తకం జిరాక్స్ కానీ ఇవ్వడం లేదని, అన్ని రకాల సౌకర్యాలు భూ యజమానులకు అందుతున్నాయని అంటున్నారు. కౌలు రైతులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపుకపోవడంతో కౌలు రేట్లు ఒకసారిగా తగ్గిపోయాయి. మండలంలోని పంగులూరు, చందలూరు, నూజిల్లపల్లి, బూదవాడ గ్రామాల్లో కొంత సారవంతమైన భూములు ఉండటంతో గతేడాది ఎక్కడ రూ.25వేల నుండి రూ.30వేల వరకు కౌలు ధర పలికింది. అయితే ఈ సంవత్సరం రూ.15 వేలకు కూడా అడిగే పరిస్థితి కనిపించడం లేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న కొన్ని గ్రామాల్లో కౌలు రేట్ల ప్రస్తావన రాలేదు. ఒకవేళ భూమి కౌలుకు తీసుకున్న ఏ పంట సాగు చేయాలో అర్థం కాక రైతులు సతమతం అవుతున్నారు. ఈ పరిస్థితుల్లో కౌలు రైతులను 'ప్రజాశక్తి' పలకరించింది.



ఖాళీగా ఉన్న వ్యవసాయ భూములు

కౌలు వ్యవసాయం చేయలేను



వజ్జా వెంకట్రావు. కౌలు రైతు, ఆరికట్లవారిపాలెం

గతేడాది 12 ఎకరాలు కౌలుకు తీసుకొని నల్ల బల్లి సాగు చేశానని ఆరికట్టవారి పాలెంకు చెందిన కౌలు రైతు వజ్జా వెంకట్రావు తెలిపారు. పొగాకు ఇంటికి చేరి ఐదు నెలలైనా ఇప్పటికి ఒక్క చెక్కు కూడా అమ్మ లేదని తెలిపారు. పొగాకు కొంటారో లేదో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో కౌలు వ్యవసాయం చేయలేనని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రయత్నంలో లేనని తెలిపారు. ఏ పంట పరిస్థితి బాగోలేదని అన్నారు. గతేడాది ఎకరా రూ.25 వేలకు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశానని తెలిపారు.

ఏడెకరాలు కౌలుకే సాగు చేశా



గుడిపూడి శ్రీనివాసరావు. కౌలురైతు, పంగులూరు

సొంత భూమి సెంటు కూడా లేకుండా గత నాలుగేళ్లుగా ఏడెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసినట్లు పంగులూరుకు చెందిన గుడిపూడి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఏట వ్యవసాయంలో నష్టాలు వస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ ఏడాది పొగాకు అమ్ముడు పోకపోవడం వలన పూర్తిగా అప్పులు పాలైనట్లు తెలిపారు. కౌలు వ్యవసాయం చేయలేనని తెలిపారు. భూమి యజమానులను ఇంతవరకు అడగలేదని తెలిపారు. గతేడాది ఎకరా రూ.30వేలు పలికిన కౌలు ఈ ఏడాది రూ.15, రూ.16 వేలు మాత్రమే ఉందని తెలిపారు.

కౌలు తగ్గించినా సాగు చేయలేం



బెజ్జం రమేష్ బాబు, కౌలు రైతు, నూజిల్లపల్లి.

గతేడాది 20 ఎకరాలు కౌలు భూమి తీసుకొని నల్లబర్లి పొగాకు సాగు చేసినట్లు నూజెల్లపల్లికి చెందిన కౌలు రైతు బెజ్జం రమేష్‌బాబు తెలిపారు. ఇంతవరకు మార్క్‌ఫెడ్ నుండి కొనుగోలు మెసేజ్ రాలేదని తెలిపారు. అసలు కొంటారో కొనరో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులు అలాగే ఉన్నాయని అన్నారు. అందువలన ఈ సంవత్సరం కొంత భూమిలోనే వ్యవసాయం చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎకరా రూ.30 వేలు కౌలు ఉన్న భూమి ఇప్పుడు రూ.15 వేలకు కూడా అడగడం లేదని అన్నారు. కౌలు రేట్లు పూర్తిగా తగ్గిపోయాయని తెలిపారు. భూ యజమానులు కబురు చేస్తున్నప్పటికీ కౌలు రైతులు ఆసక్తి చూపటం లేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అన్నీ భూ యజమానులకే పోతున్నాయని, వ్యవసాయం

మోసం చేయడంలో కూటమి ప్రభుత్వం దిట్ట: వైసిపి

ప్రజాశక్తి - ముండ్లమూరు

సిఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మహిళలు, ప్రజలను మోసం చేస్తున్నాడని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆరోపించారు. స్థానిక శివాలయం వద్ద వైసిపి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు వైసిపి కన్వీనర్ చింతా శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో శివప్రసాదరెడ్డి, జెడ్‌పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడారు. 'బాబు షవ్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇబ్బంది పడుతున్న కార్యకర్తలు, నాయకులకు 2029లో జగన్ న్యాయం చేస్తారని అన్నారు. ప్రతి కార్యకర్తకు బూచేపల్లి కుటుంబం అండగా ఉంటుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు వారి అవసరాలను గుర్తించి అడగకుండానే అవసరాలు తీర్చిన ఆదర్శ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో 20లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని వదిలేశారని అన్నారు. అది ఇప్పుడు జిల్లాకే పరిమితం అంటున్నారని అన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని చెప్పిన మాట అమలు చేయలేదని అన్నారు. చంద్రబాబు మోసాలు ప్రజలకు వివరించాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు మన్నం శ్రీధర్, వైసిపి కన్వీనర్ చింతా శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజస్ రత్నరాజు, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, మేడికొండ జయంతి, బంక నాగిరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూదిదేవర అంజయ్య, జిల్లెలమూడి శివయ్య, దుగ్గినేని రామకృష్ణ, కుమ్మిత అంజిరెడ్డి, పాలడుగు చిరంజీవి, సర్పంచులు నల్లమోలు వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాసులు, వంగల శ్రీనివాసరెడ్డి, గోరంట్ల రాంబాబు, మాజీ సర్పంచులు గొంది అప్పిరెడ్డి, బిక్షాలురెడ్డి, మేడగం రమణారెడ్డి, కొండారెడ్డి, అబ్బన అంజిరెడ్డి పాల్గొన్నారు.



వైఎస్ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ప్రజాశక్తి - బట్టిప్రోలు



జనార్ధనరావును సత్కరిస్తున్న ఎంపిపి

ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంపిపి డివి లలిత కుమారి అన్నారు. మండలంలోని పెద్దపులివర్రు పంచాయతీలోని జిలుగువారిపాలెం మండల పరిషత్తు పాఠశాల హెచ్ఎం మోర్ల జనార్దనరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సభలో జనార్దనరావును ఎంపిపి కవిత కుమారి, ఎంఈఓలు పులి లాజర్, నీలం దేవరాజు పూలమాల, దుశ్శాలువాలతో సన్మానించారు. జనార్దనరావు గత 8ఏళ్లుగా ఇదే పాఠశాల్లో హెచ్ఎంగా పని చేస్తూ విద్యార్థులు, గ్రామస్తుల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.

గురుకుల పాఠశాల భవనానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - పర్చూరు

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషితో స్థానిక ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నూతన భవన నిర్మాణానికి రూ.5.30 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తరలు జారీ చేసింది. గత వైసిపి పాలనలో విద్యార్థులు శిథిలావస్థకు చేరిన భవనంతో తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నూతన భవన నిర్మాణానికి ఆమోదం ఇచ్చింది. విద్యార్థులకు ఆధునిక క్లాస్ రూమ్స్, హాస్టల్ బిల్డింగు, మరుగు దొడ్లు, టీచింగ్ స్టాఫ్ రూమ్స్, ఫర్నిచర్ ఆధునికరణ పనులకు అంచనాలతో నిధులు మంజూరు చేసింది. గత ఐదేళ్లు నిరాదరణకు గురైన గిరిజన గురుకుల పాఠశాల, హాస్టల్స్‌కు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆత్యాధునిక వసతులతో హాస్టల్ భవనం నిర్మించేలా ప్రణాళికలు చేశారు. ఐదేళ్ల సమస్యలతో ఇబ్బంది పడ్డ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కృషితో నూతన బిల్లింగ్ నిర్మాణానికి ప్రణాళిక రూపకల్పన చేసింది. దీనిలో భాగంగా నూతన తరగతి గదుల నిర్మాణంకు రూ.1.60 కోట్లు, నూతన హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ.3.19 కోట్లు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.16 లక్షలు, ఆధునికరణ పనులకు రూ.35 లక్షల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు.



రోవర్ సహాయంతో శిక్షణ ఇస్తున్న అధికారులు

సర్వేపై సచివాలయాల సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వివిధ గ్రామల్లో నిర్వహించే సమీత్వ సర్వేపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ హాయకులు, విఆర్ఒలు, సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితర సిబ్బందికి శిక్షణ గురువారం నిర్వహించారు. ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో సమిత్వ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు. డిప్యూటీ ఎంపిడిఒ కె సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్వే కార్యక్రమానికి సంబంధించి రోవర్ ఉపయోగించి ఫీల్డులో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.



బ్యాంకు మేనేజర్లతో మాట్లాడుతున్న సిఐ ఎ సుబ్బరాజు

బ్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజలు బ్యాంకుకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, వృద్ధులైతే తప్పనిసరిగా మరో వ్యక్తిని తోడు తీసుకువెళ్లాలని సిఐ ఎ సుబ్బరాజు అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. బ్యాంకులు, ఎటిఎం మిషన్ వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకు వద్ద తప్పనిసరిగా వాచ్మెన్ ఉండే విధంగా బ్యాంకు మేనేజర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.



గుర్రపు డెక్కపై జల దీక్ష చేస్తున్న అశోక్ బాబు

రైతులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రతి ఏట మురుగు కాలువలోని గుర్రపు డెక్క కారణంగా అధిక వర్షాలకు మురుగు నీరు బయటకు వెళ్లే మార్గం లేక వేలాది ఎకరాల పంటలు దెబ్బతింటున్నప్పటికీ రైతుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. భట్టిప్రోలులోని అద్దేపల్లి నుండి గూడవల్లి, గంగోలు వరకు ప్రవహించే కనగాల అప్లోయెంట్ మురుగు కాలువలో పేరుకుపోయిన కుర్రపు డెక్క తక్షణమే తొలగించి ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసే వరి పంటను కాపాడాలని డిమాండ్ చేశారు. కాలువలోని గుర్రపు డెక్కలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కర్రల వంతెనపై దీక్ష చేపట్టారు. అధికారుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో జల దీక్ష ప్రాంతం నుండి రైల్వే గేటు సమీపంలోఇన వైఎస్ఆర్ విగ్రహం వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభించే వరకు దీక్షలు విరమించేది లేదని పట్టుపట్టారు. దీక్షా శిబిరానికి వేమూరు సిఐ పసుపులేటి రామకృష్ణ, భట్టిప్రోలు, కొల్లూరు ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో చేరుకొని పరిస్థితి సమీక్షించారు. కాగా మురుగు నీటి పారుదల డిఇపి వీరయ్య ధర్నా ప్రాంతానికి చేరుకొని హామీ ఇవ్వడంతో ధర్నా నిర్మించారు. ఎంపీపీ డివి లలిత కుమారి, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, సిరాజుద్దీన్, మాజీ ఎఎంసి చైర్మన్ ఏడుకొండలు, శ్రీనివాసరావు, రమేష్, శ్రీనివాసరావు, పిచ్చయ్య శాస్త్రి, నాగేశ్వరరావు, చిన్నారి పాల్గొన్నారు.



వరదలు వస్తే సహాయక చర్యలకు సంసిద్ధంగా ఉండాలి..

కలెక్టర్ వెంకటమురళి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలని కలెక్టర్ చెప్పారు. కష్ణానది వరద అకస్మాత్తుగా వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాల వివరాలు, జనాభా వివరాలు సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో ఉన్న బాపట్ల జిల్లాకు తుపాను హెచ్చరికలు వస్తే ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు, జలమయం అయ్యే గహాల వివరాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. వరద, తుపాను, భారీ వర్షాలకు నష్టాలు, ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై వేరువేరుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాలు అధికంగా కురవడం, డ్యాములలోకి వరద నీరు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. 14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు. కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో బలోపేత చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ ప్రాంతాలలో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వద్ధులు చిన్నారులను గుర్తించి వివరాలు పంపాలన్నారు. మర బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాసు కేంద్రాలు ముందుస్తుగా గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, పునరావాస కేంద్రాలలో పది రోజులు భోజన సదుపాయాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి 30 కుటుంబాలకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉండేలా నియామకాలు చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతానికి ఒక మండల అధికారిని నియమించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిపిఓ షాలెంరాజు పాల్గొన్నారు.



'అన్నదాత సుఖీభవ పథకం'

నగదు పంపిణీని వేడుకగా నిర్వహించాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు పంపిణీ చేయనున్న కార్యక్రమాన్ని వేడుకగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు. రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యమన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులను చైతన్య పరచడం ద్వారానే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్నింటిలోకి తెస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రజలకు బాధ్యతగా సేవలందించేలా వాట్సాప్ గవర్నెన్స్ వస్తుందన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. లోపాలు సవరించడానికే ఆర్‌టిజిఎస్, (రియల్ టైం గవర్నెన్స్ సిస్టం)ను ప్రవేశపెట్టామని, పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగు, సాగునీటి చెరువులన్నింటినీ సమృద్ధిగా జలాలతో నింపాలన్నారు. వాటిపై నిర్వహణ, పర్యవేక్షణ ఉంటే సుస్థిర వ్యవసాయం అభివద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలతో వ్యవసాయ రంగంలో జిడిపి పెరుగుతుందని, ఈ విషయాలపై రైతులకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితా ఆర్ ఎస్ కె లు, సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల సందేహాలన్ని నివత్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, సిపిఒ షాలెంరాజు, వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లో

ప్రతి అర్జీకీ పరిష్కారం కావాలి

పీజీఆర్ఎస్ సెల్‌లో తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార విభాగంలో ప్రతి అర్జీకి పరిష్కారం కావాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హెచ్చరించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార విభాగం (పీజీఆర్ఎస్) సెల్‌లోకి వెళ్లి అధికారులు ,సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు. కంప్యూటర్ వద్ద కూర్చొని పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుదారులకు స్వయంగా ఫోన్ చేసి, "అమ్మా, నేను మీ కలెక్టర్ మాట్లాడుతున్నా.. మీరు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం అయ్యిందా?" అంటూ వారి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని, అధికారుల పనితీరులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే పీజీఆర్ఎస్ సమర్థంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు.

ఉద్యోగ విరమణ అనంతరం

ఆహ్లాదకరంగా గడపండి..

ఎస్పీ తుషార్‌డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని పదవీ విరమణ పొందిన పోలీసులను ఎస్పీ తుషార్‌డూడి ప్రశంసించారు. గురువారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పూలమాల వేసి.. దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. స్పెషల్ బ్రాంచ్ విభా గంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన కాటూరి శ్రీనివాసరావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన సత్యనారాయణరెడ్డి, ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రావూరి వెంకట శివరెడ్డయ్యలను సత్కరించారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ పి.విజయసారది, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దిన్ పాల్గొన్నారు.



